# గలగలా గోదారి

## - భైరవయ్య

అక్కడోరవ్వ, ఇక్కడోరవ్వ - అలా పది దిక్కులా పది రవ్వలు పుట్టి ప్రళయాగ్నిలా విరుచుకు పడ్డట్టు, ఆ బాట కిరుపక్కలా పాతిక మంది కర్రలు, గునపాలు, గొడ్డళ్ళు పట్టుకుని వున్నారు. వున్నారంటే కనిపించేలా అనా. కాదురా అబ్బాయ్. గుడ్లు పేలి పోయేలా చూసినా గురివింద గింజంత కూడా ఆచూకీ తెలియనట్టుగా - చెట్ల కొమ్మల మీద ఆకుల్లో ఆకుల్లా కలిసిపోయి కొందరుంటే, బాటకిటూ అటూ వున్న డొంకలో వెనక మట్టిలో మట్టిలా కలిసిపోయి కొందరు న్నారు. కదలకూడని ఆకు కదిలినా, రేగకూడని దుమ్ము రేగినా, చెయ్యకూడని శబ్దం చేసినా, 'నాటితో నూకలు సరి' అని ఆ పాతిక మందికి తెలుసురా. అందుకే కండ చీమలు కరిచినా, డొంకలో తుమ్మ ముళ్ళు గుచ్చుకున్నా సడిలేదురా. చీమకేకంత మూలుగూ లేదురా అబ్బాయ్.

సూరీడు మూటగట్టిన మంటలాగున్నాడ్రా.ముని మాపు చీకట్లు ముచ్చుల్లాగున్నాయి. కానుకోకుంటే మీద పడి కమ్మేశాలాగున్నాయి. దూరంగా రైలు బండికూత.ఆగిన రైలు కదిలిన చప్పుడు. బాట దగ్గర జనాలు నిశ్శబ్దాలురా అబ్బాయ్. చేతనున్న ఆయుధాల మీద బిగుసుకున్న చేతులు. వాళ్ళ గుండెలు వాళ్ళ చెవుల్లో రాండోళ్ళు మోగిస్తున్నాయిరా. సంజె చీకట్లు కమ్ముకుంటున్న బాటంతా ఉత్కంఠేరా.

ఆగిన రైల్లోంచి దిగిన శాల్తీలు రెండు. ఒకటి పాపన్న. రెండు గంగడు. స్టేషనులో దిగిన పాపన్నకి అడుగు తడిబడిందిరా. పోత పోసిన ఇనపగుండులాంటి గుండె, అంతటి కండబలం కలిగున్న పాపన్న, ఆ రోజు, ఆ పొద్దు, స్టేషను బయటికి అడుగుపెట్టడానికి ఒక చిటం వెనకాడాడురా అబ్బాయ్. పుట్టుకతోటే వచ్చిన మొండి తనం, తెగువ ముందుకు నడిపించాయిరా. వెనకగా, మూసుకున్నట్టున్న కళ్ళతో మూడు దిక్కులా చూసు కుంటూ గంగిడు కదిలాడురా.

నడుస్తున్న పాపన్న, చర్మ రంధ్రాల్లోంచి నాలుగు దిక్కుల్నీ పసిగడుతూనే వున్నాడురా అబ్బాయ్.

పాపన్న ఎనుబోతులాంటి మనిషిరా అబ్బాయ్. ఆ చుట్టు పక్కల పదివూళ్ళు - వూళ్ళంటే పట్టణాలు కావురా. అన్నీ పల్లెపట్టులే. ఆ కాలంలో పట్టణాలేవీ? లెక్క పెడితే వేళ్ళకణుపులే మిగిలిపోయేవి. అవునా, ఆ చుట్ట పక్కల పది వూళ్ళలో పాపన్న పేరు చెబితే పిట్టలు కూడా వేచ్చి మంచి నీరు ముట్టేవి కావు. ఆదరిదాపుల్లో పాపన్న వున్నాడంటే పదేళ్ళు పైబడ్డ ఆడ కూతురు పెరట్లోకి కూడా వచ్చేది కాదు. మహిషాసురుడి వర్ణన విన్నావుగదరా అబ్బాయ్. పాపన్నంటే వాడేరా.

జబర్దస్తీ తప్ప, దొంగతనం లేదురా పాపన్న దగ్గర. వాడిని అడ్డేదమ్మ లెవరికీ లేనప్పుడు, దొంగతనం చెయ్యాల్సిన ఖర్మేంట్రా' వాడికి.

కోమటి కొట్టైనా,ఖామందుల కొబ్బరితోటైనా, పైరు పొలమైనా, తనకి కావలసింది పట్టుకుపోవడమే రావాడి పద్ధతి.

## బలవంతమైన సర్పము

వాడిని అడ్డే ధైర్యం కాని, సాహసం కాని ఎవ్వరూ చెయ్యలేదా అంటావా. చెయ్యకేం చేసారు.చేసిన శాల్తీలు మళ్ళీ కనిపించలేదు. కనిపించిన శాల్తీలకి కాళ్ళో, చేతులో, మరేవో మొత్తానికే లేకుండా పోయేవి. అందు



కని ఎవడూ సాహసించే వాడు కాదురా అబ్బాయ్. పోలీసులా పదూళ్ళకొకడుంటే గొప్పే అనాడు. పది మంది కలవొచ్చుగా అంటే కలవొచ్చు మరి. కలిసే వారు కాదు. తమదాకా రానంత వరకు మహబాగే. లేనిపోని పెంట ఎవడెత్తుకుంటాడు నెత్తికి. అందు మూలా నేమయిందంటే, పైరు పొలంలో నిర్లక్ష్యంగా వ దిలేసిన కలుపు మొక్క పొలమంతా ఆక్రమించినట్టు పెరిగాడురా పాపన్న.

సహజంగా వచ్చిన మొండితనం, ఆ మొండితనానికి తగ్గ కండ బలం. అంతకు మించిన దుస్సాహసమే కాకుండా, పాపన్నంటే భయ పడటానికి రెండు ముఖ్య మైన కారణాలున్నాయిరా. అవేవంటే రెండు కుక్కలు. కుక్కలంటే కుక్కలు కావు. రెండు జీమూతాలు. కుంచంలాంటి తల, సర్వీ దుంగల్లాంటి కాళ్ళు, పెకాసు ల్లాంటి పళ్ళతో, చూస్తేనే పేగులు తోడేశాలాగుండేవవి. పట్టుకు వీశెడు మాంసం, మూడు తప్పేలాలు పాలు లాగించేసేవి. మొరగడమంటే వాటికి తెలియదేమో. లాంఛన ప్రాయంగా గుర్రుమనేవి. పెద్ద పులైనా సరే వాటిని చూసి తోక ముడవాల్సిందే. అవి కరిచేవి కావు. కుత్తుక దగ్గర పట్టి గొంతు ముడి పీకేశేవిరా అబ్బాయ్. చూడటానికి మన్నుదిన్న పాముల్లా వున్నా మెరుపుల్లా మీద పడేవిరా. అంబోతులే వాటిని చూసి పక్కకి తప్పుకునేవి. మనిషన్నవాడెవడాగుతాడ్రా. వాటిని కని పెట్టుకుని వుండటానికి రంగన్నని వుండే వాడులే . వాడు పాపన్నకి బానిసే. ఆ రెండు మహమ్మారులు - రంగన్నో, పాపన్నో పెడితే తప్ప పచ్చి మంచినీరు కూడా ముట్టేవి కావురా అబ్బాయ్. పాపన్న మీద ఈగ పడటానికి కూడా సాహసించినా పేగులు చీరేసి ఎండేసే సేవి. అవి పక్కన లేకుండా పాపన్న కదిలేవాడుకాదురా. ఒక్కొక్కటీ వంద మనుషుల పెట్టు కదరా అవి. పైగా వాటికి పాపన్న మాట తప్ప, ప్రాణభయం తెలియదు కదరా.

అందుకని పాపన్న జోలికెళ్ళడానికెవడూ సాహసించ లేదురా అబ్బాయ్.

అటువంటి పాపన్న'స్టేషనులో అడుగుపెట్టగానే ఎందుకు వెనకాడాడు' అంటావా. వుందిరా అబ్బాయ్ దానికీ ఒక హేతువుంది.

అలా బోరంబోతులా తిరుగుతూ పెరుగుతున్న పాపన్న అడ్డతీగలా హద్దు పద్దుల్లేక, అలివి కాని పనులు చాలా చేసాడురా అబ్బాయ్.

ఒకసారి కరణం పొలంలోకి, దుక్కి దున్నడానికి సిద్ధమవుతున్న సమయంలో, దిగాడురా పాపన్న. ప. అరకలు, మందీ మార్బలంతో దిగాడు. 'ఈ ఏడీ పొలం నేను దున్నుకుంటున్నాను. ఈ సంగతెప్పు కరణంతో' అన్నాడురా. నోరెత్తిన వాడు లేక పోయాడ్రా. నారెక్కడ్నుంచి తెచ్చాడో, ఏం జేసాడో, పొలందున్నుకుని, పంట పండించుకుని, ధాన్యం బళ్ళ కెత్తుకుని వెళ్ళిపోయాడు. అన్ని రోజులు, కరణం ఆ పక్కలకి రాలేదురా.

మరోసారి పెద్ద రాజుగారి కొబ్బరి తోటలోకెళ్ళి, 'ఈ కాయలునాక్కావాలి. కోసుకెళ్తానని చెప్పు రాజుగారితో' అని పాతికెకరాల కొబ్బరితోట కొబ్బరి

# వనిత

జూన్ '85 సంచికలో....

## ఈ విద్యా విధానం ఎలా వుండాలి?

—మాలతీ చందూర్ సమీక్షా వ్యాసం

★

## పాఠశాలల్లో సీట్లు.... తల్లిదండ్రుల పాట్లు!

—వివిధ నగరాలలో వనితల అభిప్రాయాలు

★

## రాధా—రాజారెడ్డి

—ప్రముఖ దంపతులు శీర్షికలో

★

## భోపాల్ – ఆరు నెలల తర్వాత!

—వనితల దారుణస్థితికి దర్పణం పట్టే వ్యాసం!

★

ఇంకా—

రెండు కథలు, వాసిరెడ్డి సీతాదేవి-వాస్తవ గాధలు, డా॥ ఆలూరి విజయలక్ష్మి — వైద్యసలహాలు, 'వింధ్యవాసిని' – మాతృహృదయం (పెద్ద కథ), జె. వరలక్ష్మి – యూరప్ పర్యటన విశేషాలు (ముగింపు భాగం) – వీటన్నిటితోపాటు మీకు నచ్చే' మీరు మెచ్చే మరిన్ని శీర్షికలతో వెలువడింది!

★

విడి ప్రతి వెల : రూ. 2-50 సం॥ర చందా : రూ. 30-00

చందా॥ ఎం. ఓ ద్వారా గానీ డ్రాఫ్టు ద్వారా గానీ పంపవలసిన

చిరునామా :

పబ్లికేషన్స్ మేనేజర్, వనిత (తెలుగు), విజయా బుక్ హౌస్, చందమామ బిల్డింగ్స్, వడపళని, మద్రాసు—600 026



దినపత్రికనే చదవండి!!

ఆంధ్రజ్యోతి

సునిశిత వార్తలకు, సముచిత వ్యాఖ్యలకు


తోట వలుచుకెళ్ళిపోయాడు. పెద్దరాజుగారి మీసాలు కొరుక్కున్నా ప్రయోజనం లేకపోయిందిరా.

ఇంకో సారేమయిందంటే, మునసబుగారి కొత్త కోడలు కాలువ గట్టుకొచ్చింది. అటే వచ్చిన పాపన్న 'ఎవ్రరా ఈ గుంట అన్నాడు రంగన్నతో. అదివిని, పాపన్న సంగతి తెలియని కోడలు పిల్ల, 'ఒళ్ళు దగ్గ రెట్టుకు మాట్లాడు' అందిరా కొరకొరా మాస్తూ. పాపన్న నవ్వాడురా. తెల్లారేసరికి, వంటినిండా గాట్లతో, ఒంటి మీద నూలుపోగైనా లేని కోడలు పిల్ల శవం, పెద్ద కాలవలో తేలిందిరా.

ఇలా ఎన్నని చెప్పమన్నావురా అబ్బాయ్. బళ్ళతో సహా మళ్ళించబడ్డ ధాన్యపు బస్తాలకి, పిందెలు తప్ప మరేమీ మిగలని కొబ్బరి తోటలకి, కాలవల్లో తేలిన ఆడకూతుళ్ళ శవాలకి, పగిలిన తలకాయలకి లేక్కే లేదురా.

పది వూళ్ళలో కొంపలు అగ్గి గుండాలయ్యాయిరా. పది వూళ్ళ జనాలు గుండెలు మండుతున్నా కుంపట్ల య్యాయిరా. పది వూళ్ళ తలకాయలు ఒక్కచోట ఎట్టకేలకు కలిసాయిరా.

రంగన్న వుంచుకున్న దాన్ని పట్టి, వాడి ఆయువు పట్టు బిగించారురా అబ్బాయ్. నరమానవుడికే కాకుండా పాపన్నకి కూడా తెలియకుండా సాగిస్తున్న గుట్టు బయట పడటంతో, గిలగిల లాడినా లొంగక తప్ప లేదురా రంగన్నకి. ఆ పట్టుకు యమదూతల్లాంటి పాపన్న కుక్కలు రెండూ పటమెక్కేశాయిరా. వాటి వెనకే, పాపన్న చేతిలో రంగన్న కూడా పటమెక్కేశాడు. రంగన్నని పట మెక్కించిన పాపన్న, వెంటనే రైలెక్కి తణుకెళ్ళాడ్రా అబ్బాయ్. తణుకెళ్ళి, ఎన్నాళ్ళుగానో మాలిమి చేస్తున్న అడివి దున్నలాంటి గంగడిని వెంట బెట్టుకుని, ఆమర్నాటి సాయంత్రం అత్తిలి స్టేషనులో దిగాడు. రైలు స్టేషనులోకి ప్రవేశించక ముందునుంచీ, స్టేషను రోడ్డుని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని పరిశీలిస్తూనే వున్నాడు. వయినా లేవీ చిక్క లేదు. అయినా జంకాడురా అబ్బాయ్. జంకినా, మొండి తెగువతో ముందుకే నడిచాడ్రా.

పాపన్న, పాపన్న వెనక గంగడు ప్రతి చెట్టు ఆకునీ, ప్రతి మట్టి రేణవునీ కనిపెడుతూ కదుల్తున్నార్రా అబ్బాయ్. రెండు వందల గజాలు దాటితే గాని డొంక రాదు. డొంకల మధ్యకి ప్రవేశించిన పాపన్న మీదికి, గంగడు మీదికి రెండు శాల్తీలు దూకాయి. దూకిన శాల్తీల్ని మెలితిప్పి నేలకేసి బాదార్రా ఇద్దరూ. ఈ లోపున మిగతా శాల్తీలన్నీ ఒక్కుమ్మడిగా మీద పడ్డాయిరా. పావు గంటలో ఆ బాటంతా సంజె వెలుగేరా. సద్దుమణిగేసరికి చితికిన తలతో పాపన్నా, చీలికయిన గంగడూ, వచ్చిన శాల్తీలతో తలలు పగిలి ఇద్దరూ, కీళ్ళు విరిగి నలుగురూ, స్పృహ తప్పి అయిదుగురూ బాట మీదున్నార్రా. రోజు కుంటూ మిగతా వాళ్ళున్నారు. వాళ్ళు పీల్చే వూపిరి పెనుగాలిలా వుంది. వాళ్ళ బట్టలు మోదుగ పుల్లలా వున్నాయి. వాళ్ళ కళ్ళు మంకెన పువ్వుల్లా వున్నాయి.

సూరీడు పెద్దగా వెలిగాడురా అబ్బాయ్.

అదిరా కథ